


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

24 సోమవారం ఆగస్టు 2026 | పేజీలు: 3


## భక్తులకు శీతల పానీయాల పంపిణీ

### షాబుద్దీన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



**కోదాడ – ఆగస్టు 23 (సత్య నిష్ఠ)** ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని 27వ వార్డులో భక్తులకు శీతల పానీయాలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఖమ్మం బాల భాస్కర్ రెడ్డి సహకారంతో, శ్రీ చక్ర హాస్పిటల్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాబుద్దీన్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఈ తాగునీరు, శీతల పానీయాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమా ల్లో భాగస్వాములై సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకు లు ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు బాజాన్, బత్తుల శ్రీను, ఉమర్, నాగుల్ వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- **లేనిపక్షంలో వికారాబాద్ నుంచే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉద్యమం: గిద్దె రాజేష్**



**వికారాబాద్–ఆగస్టు 23( సత్య నిష్ఠ)**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో వికారాబాద్ జిల్లా నుంచే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటి బాట పట్టించే వరకు పోరాటం కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ హెచ్చరించారు. వికారాబాద్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడు పోతురాజు సుధీర్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గిద్దె రాజేష్, ముందుగా పోతురాజు సుధీర్ చేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచుతామని, రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, వికలాంగుల రక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే వికలాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచాలని, ఆర్టీసీ బస్సుల్లో 100 శాతం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని కోరారు. ఈ డిమాండ్లు నెరవేర్చకపోతే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై గిద్దె రాజేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై కనీసం గంటపాటు చర్చకు అవకాశం కల్పించి ఉంటే సమస్యల పరిష్కారానికి మార్గం ఏర్పడేదన్నారు. ప్రతిపక్షాలు వికలాంగుల సమస్యలపై చర్చకు వాయిదా తీర్మానాలు ఇచ్చినా అనుమతించకపోవడం విచారకరమన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని, వికారాబాద్ జిల్లా నుంచి ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా నాయకులు ఊరడి హనుమంతు అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు అనేం గణేష్, ఎం. చుక్కయ్య, జానీ, మహేష్, అర్జున్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ కాపురాల గుట్ట మీద ట్రెకింగ్





**నల్లగొండ–ఆగస్టు 23 (సత్య నిష్ఠ)**
జై జవాన్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నల్గొండ కాపురాల గుట్ట మీదకి ట్రెకింగ్ నిర్వహించారు. నిర్వాహకులు కొండోజు సత్యనారాయణ ( ఎక్స్ సి ఆర్ పి ఎఫ్ ) పాల్గొన్నారు. అంకిత, తనుష్క, రమ్య, మృనాలిక, దేవాన్ష్, రాహుల్, భరత్ కుమార్ రెడ్డి, నరేష్ ప్రతాప్, శ్రీధర్, పెద్దలు కూరెళ్లశ్రీనివాస చారి, దాసోజు రవి కుమార్, శ్యామ్ గారు, షృంప్రసాద్ గార్లు పాల్గొన్నారు. ట్రెకింగ్ వలన లాభాలు.... 1) మానసికంగా, శరీరకంగా ఉత్సాహంగా ఉంటారు. 2) గుండె మెరుగ్గా పనిచేస్తుంది. 3)శరీరంలో రక్తప్రసారణ బాగుంటుంది. 4)శ్వాస క్రియ బాగుంటుంది, సైనస్ మరియు అస్తమా రోగాలు తగ్గుతాయి. 5) ఇన్సులిన్ శ్రావం ఉత్పత్తి బాగుంటుంది.. 6) ఎముకలు బలంగా మారుతాయి., వెన్నెముక బలంగా అవుతుంది. 7) స్ట్రెస్ తగ్గుతుంది, యాక్టీవ్ గా ఉండగలరు. 8) మెదడు బాగా పని చేస్తుంది, గ్యాపకాశక్తి పెరుగుతుంది.

## దయ గుణవంతులు దాతలు వారి సహకారం చాలా గొప్పది

### నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్

**కోదాడ – ఆగస్టు 23 (సత్యనిష్ట):** గ్రామాలలో అభివృద్ధికి దాతల సహకారం చాలా గొప్పదని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో నడిగూడెం గ్రామ వాస్తవ్యులు, చిరు వ్యాపారవేత్త దివ్వెల శ్రీనివాసరావు కనక దుర్గ దంపతుల సహకారంతో గ్రామంలోని వైకుంఠధామం నందు బోరు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని వైకుంఠధామమును అన్ని అంగులతో



సుందరి కరణ చేయుటకు దాతల సహకారం కోరుతు న్నట్లు తెలిపారు. గ్రామస్తులు, గ్రామ శ్రేయోభి లాషులు దాతలుగా ముందుకు వచ్చి వైకుంఠధామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగారపు సరస్వతి రాము, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, దాత దివ్వెల శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తుల పట్ల మండల ప్రజలు అప్రమతంగా ఉండండి

- విఆర్ పురం ఎస్ఐ ఎస్కె సాధిక్



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్‌పురం మండల ప్రజలకు పోలీసు వారి హెచ్చరిక మండలంలోని వివిధ గ్రామంలో అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారు అని సమాచారం అదేవిధంగా భద్రాచలం పాల్వంచ కొత్తగూడెం పరిసర ప్రాంతాల నుంచి పాత సామాన్లు కొనడానికి వస్తూ చెత్త ఏరోకోడానికి వచ్చి మి గృహల వద్ద తనిఖీలు చేసి రాత్రి సమయంలో దొంగతనాలు చేయడానికి అవకాశం ఉంది కాబ్బటి అనుమానానితులు గాని ఎవరైనా కొత్త వ్యక్తులు గాని వస్తే వారి పట్ల నిఘా ఉంచగలరు లేదా వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు అని ఎస్ఐ ఎస్కె సాధిక్ తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవం

- అంగరంగ వైభవంగా....
- హాజరైన కార్పొరేటర్ అల్లి సుభాష్



**నల్లగొండ-ఆగస్టు 23( సత్య నిష్ఠ)**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ పెద్దబండలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగను ముదిరాజుల ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ , ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బోళ్ళ వెంకట్ ముదిరాజ్, అద్వకేట్ , పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ బోళ్ళ రాము ముదిరాజ్, అలాగే ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత, భక్తులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# పోరాటయోధుడు కుకడుపు ప్రసాద్

- నెమ్మది వెంకటేశ్వర్లు




**కోదాడ – ఆగస్టు 23 (సత్యనిష్ట)** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, కార్మిక, కర్షక ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషిస్తూ పేదల పక్షపాతిగా పేరు పొందిన గొప్ప పోరాట యోధుడు కుక్కడపు ప్రసాద్ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగిన కుక్కడపు ప్రసాద్ 6వ, వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రసాద్ ధనిక, రైతాంగ కుటుంబంలో పుట్టి వారి తండ్రిగారైన కుక్కడపు రంగయ్య అడుగుజాడల్లో నడుస్తూ విప్లవ రాజకీయాల్లో తను చెరగని ముద్ర వేసు కున్నారని ఆయన కొనియాడారు. కోదాడ పట్టణ అభివృద్ధి తో పాటు వివిధ రంగాల కార్మిక వర్గాన్ని సమీకరించి వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడు ప్రసాద్ అన్నారు. ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ పట్ల అసంచలమైన విశ్వాసంతో ఎన్ని వడదడుకులొచ్చినా ఎర్రజెండా నీడలో తుదికంటూ నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన వ్యక్తి ప్రసాద్ అన్నారు. ఈ యొక్క సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకల పల్లి రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వర రావు, మునగాల మండల సిపిఎం కార్యదర్శి శ్రీరాములు, జుట్టు కొండ బసవయ్య, వట్టెపు సైదులు, డాక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ రంగారావు, అలసగాని బ్రహ్మయ్య, కుక్కడపు బాబు ప్రసాద్ సతీమణి కుక్క డప్పు నళిని, మరియన్న, కోటేశ్వరావు, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆరాధన మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక

- సమస్త జీవరాశిని కంటికి రెప్పలా కాపాడేది గ్రామ దేవతలే



**కోదాడ – ఆగస్ట్ 23 (సత్యనిష్ట)** పట్టణంలో ఎడ్ల బండ్లు ముస్తాబు చేసి గ్రామాల సంస్కృతిని కాపాడుతున్న కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అభినంద నీయులనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు బోనాలు ఎత్తుకొని కోదాడలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాల్లో అంతర్భాగమని, తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నల్లమల ఉత్తం పద్మావతి రెడ్డి తో పాటు పలువురు పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆరాధన మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మ వారిని కొలవడం తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకతను చాటుతుందని అన్నారు. భూమి మీద ఉన్న సమస్త జీవరాసులకు, గ్రామాలను కంటికి రెప్పలా కాపాడేది గ్రామ దేవత లేనని, ప్రజలకు సుఖశాంతులు, సుభిక్షాలు ప్రసాదించాలని అమ్మ వారిని వేడుకున్నారు. పండుగ సందర్భంగా ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా ముస్తాబు చేసి ఊరేగింపులో పాల్గొనడం ద్వారా గ్రామీణ సంస్కృతి, సంప్ర దాయాలను కాపాడేందుకు కృషి చేస్తున్న కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అభినంద నీయులని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్, పట్టణ మహిళలతో కలిసి బోనలు ఎత్తుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించగా, భక్తులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్మన్ దేవర మల్లేశ్వరి, కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార సీతయ్య, కౌన్సిలర్ లు తోట జ్యోతి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, గ్రామ రైతు కమిటీలు ముత్యాలమ్మ తల్లి కమిటీలు గ్రామ పెద్దలు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యం అమ్ముతున్న వైన్స్ షాప్ యజమాన్యం

- వైన్ షాప్ యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి
- టీటీడీపి మండల కార్యదర్శి సోడే జోగారావు



**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం రేఖ పల్లి వైన్స్ షాపులో అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని టీడీపీ మండల కార్యదర్శి సోడే జోగారావు ఆరోపించారు ఒక క్వాటర్ బాటిల్ పై 10రూ నుండి 20రూ వరకు ఒక ఫుల్ బాటిల్ పై 40రూ అదనగా అమ్ముతున్నారని బెల్టు షాపులకు ఒక క్వాటర్ బాటిల్ 230రూ ఇవ్వగ బెల్టు షాపు దారులు 250 రూ అమ్ముతున్నారు అధిక ధరలు అమ్మి ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారని అధిక ధరలకు మద్యం అమ్మడం వల్ల ప్రభుత్వానకి చెడ్డ పేరు వస్తుందని తక్షణమే ఎక్సేంజ్ శాఖ అధికారులు ఎంఆర్ పి రెట్లకు మద్యం అమ్మే విదంగా చెర్యలు తీసుకోవసలసిందిగా కోరారు లేని పక్షంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ గారి దృష్టికి తీసుకెళ్తామని ఇప్పటి కైనా మద్యం అధిక ధరలకు అమ్మకుండా ఎం ఆర్ పి రెట్లకు అమ్మే విదంగా ఎక్సేంజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకువాలని కోరారు

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **రేపటి ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి**
- **నల్లగొండలో ఎన్‌జీ కళాశాల నుంచి భారీ ఆటో ర్యాలీ, సభ**

నల్లగొండ-ఆగస్టు 23( సత్య నిష్ఠ )

ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రేపు జరగనున్న ఆటోల బంద్‌ను కార్మికులు జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టీ యూ,, సీఐటీయూ , ఏఐటీయూసీ , బి ఆర్ టీ యూ సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో భారీ ఆటో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల నుంచి భారీ సంఖ్యలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించి ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్‌టీసీ రంగంలో ఈవీ ఆటోలను ప్రవేశపెట్టడం వల్ల సాంప్రదాయ ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌టీసీ రంగంలో ఈవీ ఆటోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి ఆటో కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలకు




గురైన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలవాలని కోరారు. ఏళ్ల తరబడి ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్న కార్మికులు వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 50 సంవత్సరాలు దాటిన ఆటో కార్మికులకు నెలవారీ పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రేపు జరగనున్న ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులందరూ ఐక్యంగా బంద్‌లో పాల్గొని తమ ఐక్యతను చాటాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ ,జిల్లా అధ్యక్షులు బి నర్సింహా, కార్యదర్శి బొమ్మిడి నగేష్,సీఐటీయూ , ఏఐటీయూసీ , ఇఫ్ట్ సంఘాల నాయకులు, ఏ ఐ టి సి నుండి లెనిన్ కేస్ రెడ్డి, సిఐటియు జిల్లా సహకార దర్శి అవుట రవీందర్, అద్దంకి నరసింహ, హనుమంతునాయక్, బి ఆర్ టి యుజిల్లా కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి, యాదయ్య, సల్మాన్, చాగంటి రాములు, పి యాదయ్య, కత్తుల చందు, రావుల వీరేష్, దాసరి నర్సింహా, ఆటో కార్మికులు, కార్మిక సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి

**బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు దుండిగాల అంజయ్య**

**మిర్యాలగూడ-ఆగస్టు 23 (సత్య నిష్ట)**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని బి ఆర్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుండిగాల అంజయ్య అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో స్థానిక బి ఆర్ టి యు ఆఫీస్ యందు బి ఆర్ టి యు రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ మహాసభలో బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు దుండిగలా అంజయ్య మాట్లాడుతూ బి ఆర్ టి యు రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని కార్మికులకు జీతాలు పెంచడం విషయంలో బోనస్ లుపెంచడం విషయంలో పిఎఫ్, ఈఎస్ఐ ఏర్పాటు చేయించడంలో బి ఆర్ టి యూనియన్ ముందు ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ టి యు  పట్టణ అధ్యక్షులు అయిల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యంగా పనిచేస్తూ నిరంతరం కార్మికులలో వస్తున్నటు వంటి సమస్యల మీద కలిసికట్టుగా పనిచే యాలని వారి డిమాండ్ నెరవేర్చుకోవడంలో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసుకొని




ముందుకు పోవాలని వారన్నారు అదేవిధంగా పట్టణంలోని రైస్ మిల్ డ్రైవర్లకు ఎప్పుడు ఇలాంటి సమస్య వచ్చినా బి ఆర్ టి యు కార్మిక సంఘం నిరంతరం అందుబాటులో ఉంటుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమం లో బిఆర్టియు రైస్ మిల్ ఆపరేటర్ యూని యన్ కు గౌరవ అధ్యక్షులుగా నల్లమోతు సిద్ధార్థ గారిని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పట్టం శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ పాషా, పట్టణ కోశాధికారిగా వెలగపూడి వెంకట రావు ఉపాధ్యక్షులుగా కులుకుల దశరథ, జమ్మి గుంపుల సుధాకర్, భీమిరెడ్డి వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శులు గా ఎస్కే గౌస్, ఎం భూపతిరావు, జి ఈశ్వరరావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కులుకుల సైదులు, భారీ అశోక్, ఎం నాగరాజు, పులి కరుణాకర్, కంపసాటి నాగరాజు మరియు 31 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

# జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రంథపాలకుడు...

- **ఉత్తమ గ్రంథాలయ శాస్త్ర ఉపాధ్యాయ అవార్డులను ఏర్పాటు చేయాలి**
- **రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ విజ్ఞప్తి**

నలగొండ -ఆగస్టు 23( సత్యనిష్ట)





దేశ నిర్మాణంలో గ్రంథాలయాలు, గ్రంథపాలకులు మరియు గ్రంథాలయ--సమాచార శాస్త్ర ఉపాధ్యాయులు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి, జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రంథపాలకుడు" ఉత్తమ గ్రంథాలయ శాస్త్ర ఉపాధ్యాయుడు" అవార్డులను ఏర్పాటు చేయాలని తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కుమార్ చేగొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ములిలికు విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులకు జాతీయ పురస్కారాలను అందిస్తూ వారి సేవలను గౌరవిస్తోందని అసోసియేషన్ పేర్కొంది. అదే విధంగా విద్య, పరిశోధన, విజ్ఞాన పరిరక్షణ, సమాచార వ్యాప్తి మరియు సమాజంలో జ్ఞాన వికాసానికి నిరంతరం సేవలందిస్తున్న గ్రంథాలయ వృత్తి నిపుణులకు కూడా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు అవసరమని తెలిపింది.గ్రంథపాలకులు జ్ఞాన సమాజానికి వెన్నెముకలు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పరిశోధకులు మరియు సమాజానికి అవసరమైన విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో వారు కీలక పాత్ర పోషిస్తున్నారు. జ్ఞాన భారత్ నిర్మాణం ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకం"లిలి అని తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ పేర్కొంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో లిలిఉత్తమ గ్రంథపాలకుడు ఉత్తమ గ్రంథాలయ శాస్త్ర ఉపాధ్యాయుడు  కోసం ప్రత్యేకమైన జాతీయ స్థాయి పురస్కారాలు లేకపోవడం వల్ల, దేశవ్యాప్తంగా సేవలందిస్తున్న లక్షలాది గ్రంథాలయ వృత్తి నిపుణులకు తగిన గుర్తింపు లభించడం లేదని అసోసియేషన్ అభిప్రాయపడింది. అందువల్ల యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ , నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ

లేదా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా జాతీయ స్థాయిలో క్రింది రెండు పురస్కారాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతిని కోరింది. 1 జాతీయ ఉత్తమ గ్రంథపాలకుడు అవార్డు

2. జాతీయ ఉత్తమ గ్రంథాలయ శాస్త్ర ఉపాధ్యాయుడు అవార్డు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల తరహాలో ఈ పురస్కారాలను ఏర్పాటు చేయడం ద్వారా దేశంలోని గ్రంథాలయ రంగానికి గౌరవం పెరగడంతో పాటు, గ్రంథాలయ వృత్తి నిపుణులు మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రేరణ లభిస్తుందని అసోసియేషన్ పేర్కొంది. వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధనలో జ్ఞానం, పరిశోధన, సమాచార ప్రాప్తి మరియు డిజిటల్ విజ్ఞానాన్ని విస్తరించడంలో గ్రంథాలయాల పాత్రను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షులు ఆచార్య లక్ష్మణరావు, కార్యదర్శి డాక్టర్ రవికుమార్ చేగొని ను కోరారు .

# లండన్‌లోని ప్రసిద్ధ అంబేద్కర్ హౌస్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**నలగొండ-ఆగస్టు 23(సత్య నిష్ఠ):** బాబాసాహెబ్' డాక్టర్' బీఆర్ అంబేద్కర్ 1921-22లో లండన్‌లోని ప్రిమ్‌రోజ్‌హిల్ ప్రాంతంలోని 10 కింగ్ హెన్రీస్ రోడ్‌లో నివసించారు. ఆ చారిత్రక ఇంటిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. మహనీయులు డాక్టర్ అంబేద్కర్'హౌస్‌ను సందర్శించడం ఒక ఆధ్యాత్మికక్షేత్రాన్నిసందర్శించడం లాంటిది. ఇది జీవితకాలపు స్ఫూర్తినిస్తుంది. సామాజిక న్యాయం కోసంఅంకితభావంతో పనిచేయాలన్న నా ఆకాంక్ష మరింత పెరిగింది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శకుల డైరీలో రాశారు. అంబేద్కర్ హౌస్‌ను ప్రస్తుతం డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అంకితమైన మ్యూజియంగా ఏర్పాటు చేశారు. రాజ్యాంగబద్ధత, సమానత్వం, కులరహిత సమాజం, అణచివేత లేని సమాజం, సామాజిక న్యాయానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం వంటి ఆయన సిద్ధాంతాలను ఈ మ్యూజియం ప్రతిబింబిస్తుంది. దాదాపు గంటపాటు సాగిన పర్యటనలో అంబేద్కర్‌మ్యూజియం ఏర్పాటులో కీలక పాత్రపోషించినయాంటీ కాస్ట్‌డిస్క్రిమినేషన్



అలయన్స్ (ACDA) చైర్ శ్రీమతి సంతోష్ దాస్,ఎంబీఏయూకే లో బాబాసాహెబ్ జీవితానికిసంబంధించిన వివిధఅంశాలను ముఖ్యమంత్రికి వివరించారు. పర్యటనపూర్తయిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నా జీవితంలో ఇది గొప్ప క్షణాల్లో ఒకటి. భారతీయుల్లో గొప్ప వ్యక్తుల్లో ఒకరైన బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితంలోని వ్యక్తిగత కోణాన్ని చూసి, ఆయనతోముడిపడిన వస్తువులను తాకగలగడం ఎంతో గొప్ప అనుభూతి" అని అన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం అఖిల భారత నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి

**నలగొండ-ఆగస్టు 23( సత్య నిష్ఠ )** సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం అఖిల భారత నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఈరోజు (24.08.26) ఉదయం 3 గంటలకు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. వారికి సిపిఐఎం నల్లగొండ జిల్లా కమిటీ జోహార్లు, సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి మరియు తెలంగాణ రైతాంగానికి తీరని లోటు. వారు వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతానికి చెందిన రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన సాగునీటి



వనరులు, భూ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన పోరాటయోధుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాగునీటి వనరులపై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యూహాత్మక పత్రం సమర్పించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరి అనేక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక సమస్యలపై పోరాడి సాధించిన యోధుడు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతి సబ్జెక్టు పైన నికరంగా అధ్యయనం చేసి చెప్పిన మహా నాయకుడు. ఆయన లేడు అన్న వార్త ఊహించలేకపోతున్నాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో ఉద్యమ అనుబంధం ఉన్నది. ఆయన నిరాడంబరత, నిజాయితీకి మారుపేరుగా నిలిచినారు. ఆయనకు మరోసారి నల్లగొండ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుంది.

# పిట్టలగూడెంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- **ధర్వేశిపురంలో ఘనంగా నిర్వహణ**

**నలగొండ-ఆగస్టు 23( సత్య నిష్ఠ )** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో 1984 85 సంవత్సరాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నల్గొండ పట్టణంలో విజయసింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, నేలాంటినర్సి oహ, యాదగిరి, వెంకటాచారి, కృష్ణమూర్తి,



శ్రీరామ్ రెడ్డి ,యాదయ్య, సుదర్శన్ రెడ్డి, కృష్ణ ,నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, లక్ష్మయ్య ,లాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుతో మృతి చెందిన నవదీప్ కుటుంబానికి రూ.2.58 లక్షల ఆర్థిక సాయం

**నార్కట్పల్లి-ఆగస్టు 23 (సత్య నిష్ఠ )** ఔరవాణి గ్రామానికి చెందిన బొంతల నవదీప్ (16) ఈ నెల 19న పాము కాటుకు గురై మృతి చెందారు. ప్రాణాలు కాపాడేందుకు కుటుంబ సభ్యులు రూ. 12 లక్షల వరకు వైద్య ఖర్చులు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో తండ్రి రఘుపతి, తల్లి ప్రేమలత కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఔరవాణి గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ ముప్పిడి మారయ్య ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.

అందిన విరాళాలు:
ముప్పిడి మారయ్య -- 25 కిలోల బియ్యం, రూ. 2,500/-
గ్రామ ఉప సర్పంచ్ -- రూ. 10,000/-
వార్డు సభ్యులు -- రూ. 30,000/-
ఆడపిల్లలు -- రూ. 16,000/-
కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి -- రూ. 2,00,000/-
మొత్తం: రూ. 2,58,500/- ం 25 కిలోల బియ్యం

మరింత మంది దాతలు ముందుకు వచ్చి బొంతల రఘుపతి కుటుంబానికి సహాయం అందించాలని ముప్పిడి మారయ్య కోరారు. ముప్పిడి మారయ్య సెల్: 9492186783

## అల్లూరి సీతారామరాజు ఇంటర్ నేషనల్ ఎయిర్పోర్ట్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిప్రయాణం

**నలగొండ-ఆగస్టు 23(సత్య నిష్ఠ )** విశాఖలో 'బ్రిక్స్ 'సదస్సు పూర్తి చేసుకుని భోగాపురంలోని అల్లూరి ఎయిర్ 'పోర్ట్'కువెళ్లిన సిఎం అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఇతర అధికారులతో కలిసి గన్నవరంఎయిర్' పోర్టుకుచేరుకున్న సిఎం చంద్రబాబు



అల్లూరి సీతారామ రాజు ఎయిర్పోర్ట్ నుంచి విమానసర్వీసులు అధికారికంగా ప్రారంభమైన తరువాత తొలిసారి అక్కడ నుంచి ప్రయాణం చేసిన ముఖ్యమంత్రిచంద్రబాబు..

## ఓటర్ల జాబితా సవరణ.. అన్‌మ్యాప్డ్ ఓటర్లకు నోటీసులు జారీ



**నలగొండ-ఆగస్టు 23(సత్య నిష్ఠ )** 2026 ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా, రాష్ట్రంలోని 32.36 లక్షల అన్‌మ్యాప్డ్ ఓటర్లతో పాటు, డేటాలో వ్యత్యాసాలున్న ఓటర్లకు ఈఆర్వోలు అక్టోబర్ 15లోగా దశలవారీగా నోటీసులు జారీ చేస్తున్నారు. తమ పేరిట నోటీసు జనరేట్ అయిందో లేదో ఈసీఐ పోర్టల్ సందర్శించి, ఎపిక్ కార్డు లేదా మొబైల్ సంఖ్య, ఓటీపీతో సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. నోటీసు వచ్చినట్లు తేలితే,కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఈసీ నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఒకదానిని ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయవచ్చు లేదా స్థానిక బీఎల్ఓ/ ఈఆర్వోలకు రాతపూర్వకంగా అందజేయవచ్చు.